## క్లుప్తంగా...

### మోడల్ స్కూల్ జాబితా విడుదల

శంషాబాద్ రూరల్: మండలంలోని పాల్మాకులలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక జాబితాను విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో సాధించిన మెరిట్, రోస్టర్ ఆధారంగా ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో విద్యార్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 5లోగా టీసీ, బోనాఫైడ్, పదోతరగతి మెమో, కులధ్రువీకరణపత్రాలు, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

### రైతువేదికను సందర్శించిన ఆర్డీఓ



ఖానాపూర్‌లో రైతువేదికను పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రకళ

మణికొండ: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు నిర్వహించే రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే రైతు దినోత్సవానికి అవసరమైన వేదిక, ఏర్పాట్లను రాజేంద్రనగర్ ఆర్డీఓ చంద్రకళ అధికారుల బృందంతో శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గండిపేట్ తహసీల్దార్ రాజశేఖర్, మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### పంచవటీ కాలనీలో క్రీడా పోటీలు



పోటీలను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, వైస్‌చైర్మన్‌లు

మణికొండ: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటీ కాలనీలో శుక్రవారం సాయంత్రం క్రీడాపోటీలను మున్సిపల్ కమిషనర్ కె.ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక రోజును నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల దినోత్సవం రోజు గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తామన్నారు. ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డి.సీతారాం, కాలనీవాసులు పాల్గొన్నారు.

### నేటి నుంచి మనూలో 'జష్న్- ఏ-బహారన్'

రాయదుర్గం: మనూలో సాంస్కృతిక, సాహిత్య, స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను 'జష్న్- ఏ-బహారన్' పేరిట నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలు శనివారం ప్రారంభమవుతాయి. యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ పర్యవేక్షణలో, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ వరకు నిర్వహిస్తారు. శనివారం ఉదయం 8 గంటలకు యూనివర్శిటీ క్యాంపస్‌లోని ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. జూన్ 12న మెగా జాబ్ ఫెయిర్‌తోపాటు వివిధ సాహిత్య, సాంస్కృతిక, క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు.

### డీఎస్‌టీ జియోస్పేషియల్ హ్యాకథాన్-2023 విజేతలు వీరే

రాయదుర్గం: డీఎస్‌టీ జియోస్పేషియల్ హ్యాకథాన్-2023 విజేతలుగా నలుగురిని ఎంపిక చేశారు.గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఈ) పర్యవేక్షణలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) జియోస్పేషియల్ హ్యాకథాన్-2023 చివరి ఈవెంట్ నిర్వహించింది. ఇందులో శుక్రవారం నలుగురిని విజేతలుగా ఎంపిక చేశారు. ఫైజాన్‌ఖాన్( హైరిజల్యూషన్, డైనమిక్, కచ్చితమైన వాతావరణ సూచన-ఏపీఐ), ధనశ్రీ పాటిల్(యాప్, జియోస్పేషియల్ డేటా ద్వారా యూఎన్ ఎస్‌డీజీ లక్ష్యాలను కొలిచే యాప్), అంబరీష్ గంగూలీ(సామాజిక-ఆర్థిక డేటా జియోస్పేషియల్ డేటాతో పాటు పట్టిక డేటాతో ఏకీకృతం చేయబడింది), వీఎస్‌ఎస్ కిరణ్ (ముడి వచనం(టెక్స్ట్) నుంచి ముందే నిర్వచించబడిన ఎంటీటీల సెట్‌ను సంగ్రహించడానికి, నేపథ్య మ్యాప్‌లను రూపొందించడానికి సంబంధించిన జియో కృత్రిమ మేధ ఎంటీటీ (సంస్థ రిగగ్నిషన్ మోడల్) గెలుపొందినవారిలో ఉన్నారు. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని సీఐఈ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, సర్వే ఆఫ్ ఇండియా, మైక్రోసాఫ్ట్ సహకారంతో ఈ ఈవెంట్ నిర్వహించారు. 500 కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా చివరి రౌండ్‌కు 70 ఎంపిక చేశారు.



దళాల గౌరవ వందనం స్వీకరిస్తున్న అకాడమీ డైరెక్టర్



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా.. ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



మణికొండ మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ తదితరులు



జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు



బుద్వేల్ చౌరస్తాలో..



మైలార్‌దేవ్‌పల్లిలో జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



మణికొండలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



రవీంద్రభారతి స్కూల్ ఆవరణలో..



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఐపీఎస్



రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్



నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, కమిషనర్ సత్యబాబు



మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మన్ ప్రవీణ్‌యాదవ్, డైరెక్టర్లు



పాల్మాకుల మోడల్ స్కూల్‌లో..



ఏజీవర్సిటీలో..



మణికొండ మర్రిచెట్టు కూడలిలో..

## నేడు రైతు దినోత్సవ సంబురాలు



ఖానాపూర్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

శంషాబాద్ రూరల్: రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం రైతుదినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కవిత ప్రకటించారు. మల్కారం, హమీదుల్లానగర్ రైతు వేదికల వద్ద ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎంపీడీఓ వసంతలక్ష్మి, వ్యవసాయాధికారులు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరవుతారని సమాచారం.

**ఏర్పాట్ల పరిశీలన..**

మణికొండ: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తామని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఖానాపూర్‌లో రైతువేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రోజుకో అంశంపై నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఖానాపూర్‌లో నిర్వహిస్తామని ప్రకటించారు. రైతులతో పాటు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మార్కెట్‌కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొనాలని కోరారు. నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రవీణ్‌యాదవ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆర్. నర్సింహ, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేత



రాజేంద్రనగర్: ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. రాజేంద్రనగర్ మండలం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 156/1లో ఇటీవల కొందరు అక్రమ నిర్మాణాలను చేపట్టారు.ఈ విషయంలో స్థానికులు ఫిర్యాదు చేయటంతో స్పందించిన తహసీల్దార్ చంద్రశేఖర్ శుక్రవారం వాటిని కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో వచ్చే అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితిలో సహించే ప్రసక్తే లేదన్నారు. మరోసారి ఇలాంటి చర్యలు చేపడితే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడ కబ్జాలకు పాల్పడినా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.




ఖానాపూర్ ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న నేతలు

### హిందూ సామ్రాజ్య దినోత్సవం

మణికొండ: ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం చేసి హిందూ సామ్రాజ్య స్థాపించి 350 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో ఆయన విగ్రహానికి ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ, వివేకానంద యువజన సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మాజీ సర్పంచ్‌లు గండయ్య, నర్సింహ, లక్ష్మీనారాయణ, రాజు, సురేష్, సత్యనారాయణలతో పాటు పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్స్ అభ్యర్థులకు ఉచిత అవగాహన తరగతులు

చిక్కడపల్లి: యూపీఎస్‌సీ వచ్చే ఏడాది నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు వారం రోజుల పాటు ఉచిత అవగాహన తరగతులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు అశోక్‌నగర్‌లోని అమిగోస్ 21 సెంచరీ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రకటించారు. ఈనెల 4న ఆదివారం ఉదయం 10 గంటలకు కోచింగ్ సెంటర్ సెమినార్‌హాల్‌లో ప్రారంభమయ్యే ఈ ఉచిత అవగాహన తరగతుల్లో ఎస్‌సీఈఆర్‌టీ, జీఎస్ ఆప్షనల్ ఎంపిక, న్యూస్‌పేపర్ ఎనాలిసిస్ తదితర అంశాలపై విశ్లేషణాత్మక తరగతులు నిర్వహించబడతాయన్నారు. ప్రముఖ విద్యావేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తరగతుల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీనియర్ అధ్యాపకులు, అభ్యర్థులకు సూచనలు, సలహాలను అందిస్తారన్నారు. ఉచిత రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు 04035052121, 9000230735 నంబరును సంప్రదించాలన్నారు.

## వరదనీటి కాల్వ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో రూ.30లక్షలతో నూతనంగా చేపడుతున్న వరదనీటి కాల్వ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి 'కాయకల్ప అవార్డు'

- రాష్ట్రంలోనే మొదటి స్థానం
- రూ.60 లక్షల నజరానా
- ఎకో ఫ్రెండ్లీ కేటగిరీలో మొదటి స్థానం
- రూ.10 లక్షల నగదు బహుమతి

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పేదలకు వైద్య సేవలందిస్తున్న కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి 'కాయకల్ప అవార్డు' దక్కింది. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి రూ.50 లక్షల నగదు అందుకోనుంది. ఎకో ఫ్రెండ్లీ కేటగిరీలోను మొదటి స్థానంలో నిలవడంతో మరో రూ.10 లక్షల నగదు బహుమతిని కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ శ్వేత మహంతి ప్రకటించారు. నేషనల్ హెల్త్ మిషన్, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, క్వాలిటీ అష్యూరెన్స్ టీమ్ ఏప్రిల్ 28న కొండాపూర్ ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. స్వచ్ఛత, ఇన్‌ఫెక్షన్ సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, రోగులు, వారి కుటుంబ సభ్యులకు అందుతున్న సదుపాయాలు, బయో మెడికల్ వేస్టేజ్, పారిశుద్ధ్యం, సిబ్బంది పని తీరు, రికార్డుల నమోదు తదితర అంశాలపై అధ్యయనం చేశారు. 2022-23 ఏడాదికి గాను జిల్లా ఆస్పత్రుల కేటగిరీలలో కొండాపూర్ ఏరియా జిల్లా ఆస్పత్రి 92.13 శాతం స్కోర్‌తో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

### కరపత్రాల పంపిణీ

గచ్చిబౌలి: రవాణ శాఖ అందించే సేవలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఆ శాఖ అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. అంతకుముందు దశాబ్ది ఉత్సవాలను కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సురేందర్‌రెడ్డి, విజయరావు, వాసు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న రవాణశాఖ అధికారులు

### లిటరరీ క్లబ్ కార్యక్రమాలను విస్తృతం చేస్తాం

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలో యూనివర్శిటీ లిటరరీ క్లబ్ (యూఎల్‌సీ) కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామని యూనివర్శిటీ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అలీమ్ అష్రఫ్ జైసీ పేర్కొన్నారు. ఉర్దూ యూనివర్శిటీలోని లిటరరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కార్యక్రమాల ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అంతకుముందు 'ఉన్నత విద్యలో ముస్లీమ్‌లు' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

### స్ట్రీట్ వెండర్స్‌కు గొడుగుల పంపిణీ

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడలో శుక్రవారం వీధివ్యాపారుల (స్ట్రీట్ వెండర్స్)కు భారీ గొడుగులను పంపిణీ చేశారు. చేవెళ్ళ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డి పంపించిన గొడుగులను మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వారికి ఎండ, వర్షంతో ఇబ్బందులు పడకుండా భారీ గొడుగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు దారుగుపల్లి నరేష్, జంగయ్యయాదవ్, చెన్నంరాజు, రాజుముదిరాజ్, అంజమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం రాజేశ్వరీ దేవి అమ్మవారి కి అభిషేకం, కుంకుమార్చన, మంత్ర పుష్పం, పుష్పలంకరణ నిర్వహించారు. శివుడికి పూలతో అభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుదీర్‌గౌడ్, ఆలయ డైరెక్టర్లు, పూజారులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

నాంపల్లి: మెట్రో పాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాదు ఆధ్వర్యంలో ఈ నెల 10న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సెషన్స్ జడ్జి ప్రేమవతి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జూన్ 10న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పూర్తయ్యేలా చూడాలని, లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పోలీసు వారి సహకారంతో పోలీసు స్టేషన్ వారిగా లోక్‌అదాలత్‌లో రాజీ అయ్యే కేసుల వివరాలు తెలుసుకుని, అధిక సంఖ్యలో కేసులు పూర్తయ్యేలా చూడాలని కోరారు



### రేపు లింగాయత్ మహాసభ

చార్మినార్: తెలంగాణలో లింగాయత్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 4న చలో లింగాయత్ మహార్యాలీ నిర్వహిస్తున్నట్లు లింగాయత్ సమన్వయ సమితి సెంట్రల్ కమిటీ అధికార ప్రతినిధి కె.మల్లికార్జునప్ప తెలిపారు. ఆదివారం ఉదయం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో లింగాయత్ మహాసభ నిర్వహిస్తున్నామని అనంతరం మధ్యాహ్నం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి ట్యాంక్ బండ్ వరకు లింగాయత్ మహార్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. తమకు మద్దతుగా ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి లింగాయత్‌లు పెద్ద ఎత్తున నగరానికి తరలి వస్తున్నారన్నారు. లింగాయత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు ఓబీసీ జాబితాలో చేర్చాలని గత కొంత కాలంగా తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

### ముస్లింల సంక్షేమానికి కృషి

చార్మినార్: తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు ముస్లిం ప్రజల సంక్షేమం జోరుగా జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీ చార్మినార్ నియోజక వర్గం ఇంచార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని చారిత్రాత్మకమైన చార్మినార్ కట్టడం వద్ద పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో భాగంగా ఆయన జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు అతి తక్కువ ముస్లిం రెసిడెన్సియల్ పాఠశాలలు మాత్రమే కొనసాగాయని..ప్రస్తుతం తమ ప్రభుత్వ హాయాంలో వందన మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. షాదీ ముబారక్‌తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. రవీశ్వర్,మొఘల్‌పురా పుష్పాల రాధాకృష్ణలతో పాటు నాయకులు మహ్మద్ ఆమేర్,ఎస్.రమేష్,మహ్మద్ రషీద్,విజయ్‌కుమార్, నీరజ,కృష్ణ,మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

### క్రైస్తవ ఉద్యమకారులకు ఎమ్మెల్సీ కేటాయించాలి

నాంపల్లి: దశాబ్ది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గన్‌పార్కు వద్ద తెలంగాణ అమరవీరులకు దళిత క్రైస్తవ ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు నాగళ్ళ పోచయ్య ఇశ్రాయేల్, క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెరుషలేము మత్తయ్య మాట్లాడుతూ... తెలంగాణ క్రైస్తవ ఉద్యమకారులకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని కోరారు. అలాగే క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల పదవులను భర్తీ చేసి తెలంగాణ క్రైస్తవ పోరాట యోధులను గుర్తించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.